# ఆంధ్రప్రభ

కృష్ణా · ఎన్టీఆర్

శనివారం | 13 జూన్ 2026 | 16 పేజీలు


## రాష్ట్రంలో కూటమి నాయకుల దోపిడీ




- చంద్రబాబు వెన్నుపోటు కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు
- కూటమి ప్రభుత్వ పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు
- కృష్ణలంక రిటైనింగ్ వాల్ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించాం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్

4లో

# శ్రీ శ్రీనివాస లీలలు

- అనుమతులు లేకుండా శ్రీ శ్రీనివాస విద్యాసంస్థలు స్కూల్ నిర్వహణకు సిద్ధం
- విద్యను వ్యాపారంగా మార్చేందుకు చల్లపల్లిలో కొత్త బ్రాంచ్
- అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతున్నా పట్టించుకోని అధికారులు
- చల్లపల్లిలో ప్రైవేటు స్కూల్‌కు అనుమతి ఇవ్వలేదని అధికారుల వెల్లడి



కొత్తనాటకం..మాయ మాటల బూటకం.. ఇది శ్రీశ్రీనివాసుడి చిత్రాలు.. విద్యను వ్యాపారంగా మార్చేసి కృష్ణాజిల్లా వ్యాప్యంగా పలు చోట్ల బ్రాంచ్‌లు తెరిచి దోచుకోవటం సిద్ధహస్తులుగా మారారు. శ్రీ శ్రీనివాస విద్యాసంస్థల యాజమాన్యం అనుమతులు లేకుండా అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లిలో ఓ నూతన బ్రాంచ్‌ను ఓపెన్ చేసి చకచకా అడ్మిషన్లు తీసుకుంటున్నారు. ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా శ్రీనివాస యాజమ్యాం ఇష్టారాజ్యంగా చేస్తున్న దోపిడీకి అడ్డుకట్ట వేయలేని జిల్లా విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వినబడుతున్నాయి.

(కృష్ణాబ్యూరో,ఆంధ్రప్రభ)



4లో

# రెండేళ్లు.. అభివృద్ధి పరవళ్లు

కూటమి పాలనకు రెండేళ్లు..ఐదేళ్ల వైసీపీ హయాంలో అంధకారంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని చంద్రబాబు నేతృత్వంలోనే ప్రభుత్వం గాడిలో పెట్టడంతోపాటు అభివృద్ధి పరుగులు పెట్టిస్తోంది. అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చి ఆదాయ మార్గాలను అన్వేషిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కూటమి పాలనలో ఎన్టీఆర్ జిల్లా కూడా ప్రగతి పథంలో దూసుకువెళ్తోంది. అన్ని రంగాల్లో తిరుగులేని విజయకేతనం ఎగురవేస్తూ జిల్లా సమగ్రాభివృద్ధి సాధించే దిశగా పయనిస్తోంది. రెండేళ్ల కూటమి పాలనపై ఆంధ్రప్రభ ప్రత్యేక కథనం

(ఎన్టీఆర్ బ్యూరో,ఆంధ్రప్రభ)

4లో

- అంధకారం నుంచి వికాసం
- కూటమి పాలనలో ప్రజా సంక్షేమం
- ఎన్టీఆర్ జిల్లాలో ప్రగతి ప్రయాణం
- సూపర్ సిక్స్ అమలులో జనరంజకం
- జిల్లాలో రెండు నియోజకవర్గాలకు ఉన్నత సూచీలు
- పారిశ్రామిక దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు
- అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు
- ప్రభుత్వ పాలన భేష్.. ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తులు
- కొరవడిన ప్రజలతో మమేకం
- ఏసీ గదులకే పరిమితమవుతున్న ప్రజాప్రతినిధులు
- ఎమ్మెల్యేల పనితీరుపై విమర్శలు
- కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపాలు
- పలు నియోజవర్గాల్లో ఎవరికి వారే యమునా తీరే



ప్రజా సమస్యలకు పరిష్కారమే..

## ప్రత్యేక గ్రీవెన్స్ ఉద్దేశం

16లో

- ప్రజల వద్దకే పాలన చేరాలనే సంకల్పంతో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నాం
- కలెక్టర్ లక్ష్మీశ








### కానిస్టేబుల్‌కు అంతర్జాతీయ స్వర్ణం

16లో

### ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్త జనం

6లో

## అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి పాలన : ఎమ్మెల్యే



**పామర్రు, జూన్ 12 (ఆంధ్రప్రభ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పాలన నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం, దిశగా కొనసాగుతుందని ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. శుక్రవారం తిరుపతిలో నిర్వహించిన ఉపరిపాలనలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు కార్యక్రమంపై నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, నమ్మకం, అనే త్రిశూల వ్యూహంతో ప్రతి ఎమ్మెల్యే పని చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రజలకు రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి, సంక్షేమం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారన్నారు.

## ప్రజల్లో మార్పు తీసుకురావాలి : ఇండియన్ రెడ్ క్రాస్



**అవనిగడ్డ, జూన్ 12 (ఆంధ్రప్రభ):** రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గత నెల 24 వ తేదీ నుండి పంట కాలవ శుద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ పంట కాలువలోకి డ్రైనేజీ టాయిలెట్ల వ్యర్ధాలను పైపుల సర్వ వ్యర్థాలను పడవేయడానికి వంటకాలను ఎన్నుకున్న ప్రజలు ఆలోచన రీతిలో మార్పు రావాలని కొంత కాలవ పవిత్రతను కాపాడాలని రెడ్ క్రాస్ సభ్యులు కోరుతూ శుక్రవారం నియోజకవర్గ ఇన్చార్జి అధికారి పెనుమూడి సాయిబాబు కు వాళ్లు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ శ్రమదానం చేయటం నేర్చుకోదగ్గ విషయమని మీరు సమర్పించిన విషయాలపై పంట కాలువలోకి కనెక్ట్ చేసిన డ్రైనేజీ టాయిలెట్ వ్యర్థాలను వెంటనే తొలగించడం జరుగుతుందని హామీ ఇచ్చారు రెండో విషయమైన ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల విషయం గురించి కృష్ణా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని సాయిబాబు తెలిపారు వీరితో పాటు మండల తాసిల్దార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అవనిగడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి నీటి వనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు కూడా అర్జీలు సమర్పించారు పై అధికారులు అధికారులు అందరూ సహకారం అందిస్తే రెడ్ క్రాస్ సభ్యుల సహకారంతో క్లీన్ అండ్ గ్రీన్ అవనిగడ్డ తమ జేయ మని రెడ్ క్రాస్ సభ్యులు చెప్పారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుడివాక శేషబాబు వైస్ చైర్మన్ గరికపాటి హరిప్రసాద్ కోశాధికారి అల్లం శెట్టి వెంకటేశ్వరరావు సభ్యులు రాజనాల వీరబాబు కొండవీటి కిషోర్ బాబు ఆది రామ్మోహన్రావు కొండవీటి ఈశ్వరరావు కోడూరు శ్రీనివాసరావు తుంగల వెంకటగిరి ఎన్.ఆర్.ఎస్.కె ప్రసాద్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కిరీటం తాకట్టుపై కీలక చర్యలు



**గుడివాడ, జూన్ 12 (ఆంధ్ర ప్రభ):** కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ కిరీటం తాకట్టు వ్యవహారం నేపథ్యంలో దేవాదాయ శాఖ కీలక చర్యలు చేపట్టింది.ఆలయానికి చెందిన ఆస్తులు, నిధులు, రికార్డులను సెక్షన్ 43 నిబంధనల ప్రకారం దేవాదాయ శాఖకు అప్పగించాలని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ మేరకు ఆలయ కమిటీకి అధికారిక నోటీసులను దేవాదాయ శాఖ అధికారులు అందజేశారు. నోటీసుల ప్రకారం ఆలయ ఆస్తులు, లెక్కలు, సంబంధిత పత్రాలను శాఖ ఆధీనంలోకి అప్పగించే ప్రక్రియపై చర్యలు వేగవంతం కానున్నాయి.ఇదిలా ఉండగా, ఆలయ నిర్వహణపై తమ ఆధిపత్యం కొనసాగించేందుకు ఆలయ కమిటీ రాష్ట్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశంపై దేవాదాయ శాఖ అధికారులు నిబంధనల మేరకు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.ఆలయ వ్యవహారంలో తదుపరి పరిణామాలపై భక్తులు, స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రెండేళ్ల కూటమి పాలనలో చేసిందేమీ లేదు

- అభివృద్ధి చేయకపోగా శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారు
- గుడి, బడి తేడా లేకుండా మద్యం షాపులు నిర్వహిస్తున్నారు
- నాగాయలంక మండలంలో బుద్ధ ప్రసాద్ అల్లుడే సిండికేట్
- అక్విడెక్టుకు రంగులు వేయించి గొప్పలు చెప్పుకుంటున్నారు
- అవుట్ ఫాల్ స్లూయిస్లను ఎందుకు పట్టించుకోరు
- ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్‌పై మాజీ ఎమ్మెల్యే సింహాద్రి ఫైర్



ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు

**అవనిగడ్డ, జూన్ 12 (ఆంధ్రప్రభ):** గొప్పలు చెప్పుకోవడం తప్ప రెండేళ్ళ కూటమి పాలనలో రాష్ట్రంలో, అవనిగడ్డ నియోజకవర్గంలో చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. చంద్రబాబు రెండేళ్ళ వెన్నుపోటుని పురస్కరించుకుని వైఎస్సార్సీపీ పిలుపు మేరకు అవనిగడ్డలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి వంతెన సెంటర్ వరకూ కొనసాగిన ర్యాలీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాయకులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటికి కూత వేటు దూరంలో నిబంధనలకు విరుద్ధంగా గుడి, బడి ముందు పెట్టించిన మద్యం షాపులు ఆయనకు కనబడటం లేదా అన్నారు. నాగాయలంక మద్యం షాపుల్లో బుద్ధప్రసాద్ అల్లుడు భాగస్వామ్యం కాదా ? మండలంలో సిండికేట్ నడిపేది ఆయన అల్లుడు కాదా అని సింహాద్రి ప్రశ్నించారు.

**రంగులు వేయడం వల్ల రైతులకు ప్రయోజనమా ?**

పులిగడ్డ అక్విడెక్టుకు రూ.1.80 కోట్లతో రంగులు వేయించి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ గొప్పలు చెప్పుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఎద్దేవా చేశారు. దీనివల్ల రైతులకు ఎలాంటి ప్రయోజం ఉండదని, మురుగు పోయేందుకు అవుట్ఫాల్ స్లూయిస్లు నిర్మిస్తే రైతులకు మేలు జరుగుతుందని, ఎదురుమొండి వారధి నిర్మిస్తే దీవుల ప్రజలకు ప్రయోజనం ఉంటుందని ఈ పనులు చేయకుండా కల్లబొల్లి మాటలెందుకని సింహాద్రి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, చల్లపల్లి, కోడూరు జెడ్పీటీసీలు చింతలపూడి లక్ష్మీనారాయణ, రాజులపాటి కళ్యాణి, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మోపిదేవి, చల్లపల్లి మండల కన్వీనర్లు రేపల్లె శ్రీనివాసరావు, పరిశె మాధవరావు, భోగాది వెంకట శేషగిరిరావు, గరికపాటి వెంకటేశ్వరరావు, శీరం వెంకటేశ్వరరావు, బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోవారి పూర్ణసాగర్, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, పంచాయితీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు. ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల జయగోపాల్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒడుగు నరేంద్ర, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మద్ది చిన్నా. ఆర్టీఏ విభాగం జిల్లా అధ్యక్షుడు పొనమాల నాగరాజు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు నలుకుర్తి పృధ్వీ రాజ్, దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు కొల్లూరి శ్యామ్యూల్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు



**గుడ్లవల్లేరు, జూన్ 12 (ఆంధ్రప్రభ):** విద్యతోనే విద్యార్థులు ఉన్న శిఖరాలు అధిరోహిస్తారని మండల ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్ అన్నారు. మండలపరిధి లోని వడ్లమన్నాడు గ్రామంలో పాఠశాలలు శుక్రవారం నుండి ప్రారంభం కావడంతో గ్రామంలో ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో బాల బాలికలతో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు ఆనందంగా, అప్యాయతగా పిల్లలతో మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల బాల బాలికల కోసం ఎంతో ఖర్చు పెడుతుందో బాల బాలికలకు తెలియచేస్తూ,మధ్యాన భోజనం కూడా పిల్లలకు మంచి మెను ప్రకారం పెడుతున్నట్లు అయన అన్నారు. పాఠశాల బాల బాలికలకు తెలియచేస్తూ క్రమం తప్పకుండా పాఠశాల కు రావాలని, విద్యుత్ అనే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని విద్యార్థులకు ఆయన వివరించారు. బాగా చదువుకొని చదువు నేర్పిన గురువులకు,తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని రమేష్ బాబు పాఠశాల బాలబాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సంవత్సరం పాఠశాలకు పిల్లలు పెరగడంతో పాఠశాల మాష్టారు లను రమేష్ బాబు అభినందించారు.మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని బాల బాలికలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. అనంతరం ప్రభుత్వం అందజేసిన పుస్తకాలను బాల బాలికలకు అందజేశారు. కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

ROSARB, విజయవాడ

డి.నెం.54-15-5, ప్లాట్ నెం.301 & 302, 4వ అంతస్తు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, యన్.టి.ఆర్. యూనివర్శిటీ ఎదురుగా, విజయవాడ - 520008

**స్థిరాస్తుల విక్రయము కొరకు అమ్మకం ప్రకటన**

అనుబంధం- IV-A [నిబంధన 8 (6) & 9 (1)కి చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నిబంధనలు క్రింద చర / స్థిరాస్తులు విక్రయం కొరకు అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన చర / స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) వారిచే స్వాధీనము చేసుకొనబడిన దిగువ పేర్కొన్న ఖాతాల యొక్క బకాయి సొమ్ము రాబట్టుకొనే నిమిత్తం సదరు స్థిరాస్తులను **"అక్కడ ఏమి ఉన్నదో అదే"** మరియు **"ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. రుణగ్రహీత(లు)/తాకట్టుదారు(లు)/హామీదారు(లు)/తనఖా పెట్టిన ఆస్తులు/ బకాయిలు/కనీస ధర/ఈ-వేలం తేదీ మరియు సమయం, EMD మరియు బిడ్ పెంపు మొత్తం వివరాలు కింద పేర్కొనబడ్డాయి

**ఋణగ్రహీత/లు,హామీదారు/లు,తనఖాదారు/లు:** మెస్సర్స్ **శ్రీ కృష్ణ సీ-ఫుడ్స్**, ప్రాతినిధ్యం వహిస్తున్న భాగస్వాములు: **శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ మరియు శ్రీమతి కుంచె శ్రీ లక్ష్మి (రుణగ్రహీత).**
**రిజిస్టర్డ్ ఆఫీస్ అడ్రస్:** డోర్ నెం.27-4-3-బి2, తాడిమళ్లవారి వీధి, శ్రీరాంపురం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర.-534202.
**బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్:** డోర్ నెం. 24ఎ-9-5, లేబర్ ఆఫీస్ దగ్గర, అశోక్ నగర్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్.
**భాగస్వాముల వివరాలు: 1. శ్రీ వత్సవాయి సాయివెంకట సుబ్రహ్మణ్యవర్మ(భాగస్వామి), తండ్రి: శ్రీ కృష్ణంరాజు వత్సవాయి,** ఇంటి నెం. 259, న్యూ సంతోష్ నగర్, వెంకటేశ్వరస్వామి దేవాలయం దగ్గర, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500059.
**2. శ్రీమతి కుంచె శ్రీ లక్ష్మి (భాగస్వామి), భర్త: శ్రీ వీర బ్రహ్మోజిరావు,** ఫ్లాట్ నెం.ఎ2, ల్యాండ్‌మార్క్ ప్రైడ్ అపార్ట్‌మెంట్, BSNL ఆఫీస్ రోడ్డు ఎదురుగా, వల్లూరివారి వీధి, విజయవాడ, ఆం.ప్ర-520013.

**ఆస్థి 1:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం.118/1లో గల, 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం (ప్లాట్ నెం. 11). ఈ ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ వారి పేరుపై గునిపూడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం.4531/2020 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తిలో విడిచిపెట్టబడిన ఉమ్మడి మార్గం (జాయింట్ ప్యాసేజ్), **దక్షిణం:** కోమందూరి వెంకట నరసింహాచార్యులు వారి స్థలం, **పడమర:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన స్థలం, **ఉత్తరం:** కట్టా వరలక్ష్మి వారి స్థలం.

రిజర్వు ధర: రూ.57,06,000/- ధరావతు: రూ.5,70,600/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- ఆస్థి ఐ.డి: BARB726KRISHNA1

**ఆస్థి 2:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 118/1లో గల 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం (ప్లాట్ నెం. 6). ఈ ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ వారి పేరుపై గునిపూడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 4532/2020 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తిలో విడిచిపెట్టబడిన ఉమ్మడి మార్గం (జాయింట్ ప్యాసేజ్), **దక్షిణం:** వత్సవాయి శ్రీనివాసరాజు వారి స్థలం, **పడమర:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన స్థలం, **ఉత్తరం:** మొలుగు అరుణ కృష్ణ కుమార్ వారి స్థలం.

రిజర్వు ధర: రూ.57,06,000/- ధరావతు: రూ.5,70,600/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- ఆస్థి ఐ.డి: BARB726KRISHNA2

**ఆస్థి 3:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 118/1లో గల 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం (ప్లాట్ నెం.10). ఈ ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ వారి పేరుపై గునిపూడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 1191/2022 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తిలో విడిచిపెట్టబడిన ఉమ్మడి మార్గం (జాయింట్ ప్యాసేజ్), **దక్షిణం:** క్లెయిమెంట్‌కు చెందిన స్థలం, **పడమర:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన స్థలం, **ఉత్తరం:** వత్సవాయి సూర్య తేజ వర్మ వారి స్థలం.

రిజర్వు ధర: రూ.57,06,000/- ధరావతు: రూ.5,70,600/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- ఆస్థి ఐ.డి: BARB726KRISHNA3

**ఆస్థి 4:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 118/1లో గల 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం (ప్లాట్ నెం. 5). ఈ ఆస్తి శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ వారి పేరుపై గునిపూడి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 2896/2021 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తిలో విడిచిపెట్టబడిన ఉమ్మడి మార్గం (జాయింట్ ప్యాసేజ్), **దక్షిణం:** క్లెయిమెంట్‌కు చెందిన స్థలం, **పడమర:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన స్థలం, **ఉత్తరం:** మొహమ్మద్ హబీబున్నీషా వారి స్థలం.

రిజర్వు ధర: రూ.57,06,000/- ధరావతు: రూ.5,70,600/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- ఆస్థి ఐ.డి: BARB726KRISHNA4

**ఆస్థి 5:** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 475లో, సమీప డోర్ నెం. 19-16-132 వద్ద గల 280.5 చ.గజాల విస్తీర్ణం గల స్థలం. ఈ ఆస్తి శ్రీమతి కుంచె శ్రీ లక్ష్మి వారి పేరుపై భీమవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 2005/1997 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** క్లెయిమెంట్‌కు చెందిన స్థలం, **దక్షిణం:** సిరసపల్లి చిన్న అప్పారావు మరియు ఇతరుల భూమి, **పడమర:** మానేపల్లి సుధ వారి స్థలం, **ఉత్తరం:** దారి

రిజర్వు ధర: రూ.79,94,000/- ధరావతు: రూ.7,99,400/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- ఆస్థి ఐ.డి: BARB0KRISHSEABHIMA

**ఆస్థి 6:** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం గ్రామ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 475లో, సమీప డోర్ నెం. 19-16-132 వద్ద గల 285 చ.గజాల విస్తీర్ణం గల స్థలం. ఈ ఆస్తి శ్రీమతి కుంచె శ్రీ లక్ష్మి వారి పేరుపై భీమవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 2006/1997 ద్వారా నమోదై ఉన్నది. **హద్దులు: తూర్పు:** నిర్వాహకుడు విక్రయించిన 0.18 సెంట్ల భూమి, **దక్షిణం:** సిరసపల్లి చిన్న అప్పారావు మరియు ఇతరుల భూమి, **పడమర:** నిర్వాహకునికి చెందిన భూమి, **ఉత్తరం:** దారి.

రిజర్వు ధర: రూ.81,23,000/- ధరావతు: రూ.8,12,300/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/- ఆస్థి ఐ.డి: BARBKRISHSEABHIMA2

పైన పేర్కొన్న అన్ని ఆస్తుల ఎన్‌కంబరెన్స్‌లు : లేవు

**మొత్తం బకాయి: తేది.31.05.2026 నాటికి రూ.5,43,29,079.47** (ఐదు కోట్ల నలభై మూడు లక్షల ఇరవై తొమ్మిది వేల డెబ్బై తొమ్మిది రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే), మరియు 01.06.2026 నుండి దానిపై అదనపు వడ్డీ, కాస్ట్స్, చార్జీలు మరియు వసూలు అయ్యే వరకు అయ్యే ఖర్చులు

ఈ-వేలం తేది మరియు సమయం: 07-07-2026 మ॥ గం.02-00 ల నుండి సా॥ గం.06-00 ల వరకు
(అమ్మకం పూర్తయ్యే వరకు ఒక్కొక్కరికి 10 నిమిషాల సమయం పొడిగింపుతో)

పైన పేర్కొన్న అన్ని ఆస్తుల స్వాధీన స్థితి: భౌతికం

**ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం: 04-07-2026, మధ్యాహ్నం: 12.00 గం. నుండి 02.00 గం. వరకు**

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **https: //www.bankofbaroda.in/e-auction & ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com** వెబ్‌సైట్ లింక్‌ని చూడండి/ సందర్శించండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని సంప్రదించవలసిన నెం.లు : **0866 2428152 & 9666380310**

**తేది: 09-06-2026, ప్రదేశం: విజయవాడ** సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా